

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 9 మే 2025 — 8 పేజీలు

అన్నమయ్య జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించండి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: అన్నమయ్య జిల్లాలో రాయచోటి కేంద్రంగా నూతన కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిని మరింత అభివృద్ధి చేయడానికి జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల ఏర్పాటు అత్యవసరమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మేరకు అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని

2 లో

రాయచోటి సింహం.. అంతిమయాత్ర

- అధికారిక లాంచనాలతో పాలకొండ్రాయుడు అంత్యక్రియలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ సీనియర్ మోస్ట్ నాయకుడు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం మాజీ ఎంపీ, రాయచోటి అసెంబ్లీ నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు అంత్యక్రియలు గురువారం రాయచోటిలో అధికార లాంచనాలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం ప్రజలతో పాటు అధికారులు, అనధికారులు, వ్యాపారవేత్తలు, కార్మికులు, కర్షకులు, శ్రామికులు, జిల్లా నలుమూలల నుంచి వివిధ పార్టీల ప్రముఖ నాయకులు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కిషోర్ కుమార్ రెడ్డి, షాజహా భాష,మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అల్లాబకష్, శ్రీనివాసులురెడ్డి, రమేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, గాజుల ఖాదర్ బాషా, ఇర్షాద్ అహ్మద్, మన్నేరు రామాంజనేయులు, అందరు సమైక్యంగా పాల్గొని పాలకొండ్రాయుడు పార్థివదేహంకు శ్రద్ధాంజలి ఘటించారు.

ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొంటాం..!

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

- ఏదైనా విపత్తులు జరిగితే.. ఎలాంటి రెస్క్యూ చర్యలు చేపట్టాలి అనే అంశంపై కడప రైల్వేస్టేషన్‌లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: అనుకోని ఘటనలు ఏమైనా జరిగినట్లయితే వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా.. అత్యంత జనసంచారం ఉండే కడప రైల్వేస్టేషన్‌లో గురువారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అకస్మాత్తుగా ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే ప్రజలు ఎలా స్పందించాలో ముందు నుంచే అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు. అనుకోని రీతిలో ఉగ్రదాడులు జరిగినా, బాంబులు పేలినా, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ రక్షణ దళాలు ప్రదర్శనలు చేయడం చాలా ఉత్కంఠభరితమైన అనుభూతిని ఇక్కడి ప్రయాణీకులు ఎదుర్కొన్నారన్నారు. సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ లో భాగంగా జిల్లాలోని పలు ఉత్పాదక కేంద్రాలైన ఎన్టీపీసీ, హెచ్ పిసిఎల్, ఐఓసీఎల్, యూసీఐఎల్ లతో పాటు రైల్వేస్టేషన్ల, విమానాశ్రయం, బస్ స్టాండు లాంటి జనసంచార ప్రదేశాల్లో మాక్ డ్రిల్ ద్వారా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు రక్షణ, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై.. సాధారణ సివిల్ మాక్ డ్రిల్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇప్పటికే కొన్నించోట్ల ఈ మాక్ డ్రిల్ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నిజమైన ఘట్టంలో ఏ విధంగా అధికారిక బృందాలు, వైద్య బృందాలు వ్యవహరిస్తాయో తెలుపుతూ ప్రదర్శనలు ఇస్తున్నామని చెప్పారు. అగ్నిమాపక వాహనాలను, అంబులెన్స్‌లను, ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీములు, ఎమెర్జెన్సీ సహాయక వాహనాలు, తాత్కాలిక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, రక్షణ చర్యల్లో వినియోగించే అన్ని రకాల పరికరాలను ప్రదర్శనలో ఉంచామని కలెక్టర్ వివరించారు. భవిష్యత్తులో అనుకోని ఘటనలు ఏమైనా జరిగినట్లయితే వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉందని తెలియజేసారు. కాగా.. రైల్వే స్టేషన్ భవనాలపై ఉగ్రమూకల బాంబులతో దాడులు చేస్తే.. అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు స్పందించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపు చేయడం, వెనువెంటనే సంఘటనా స్థలానికి మాస్కులు ధరించి చేరుకున్న ఎస్‌డిఆర్ఎఫ్. సహాయక సిబ్బంది ప్రమాదంలో చిక్కుకున్న ప్రజలను కాపాడడం, నిచ్చెన, రోప్ సాయంతో కొందరిని,

2 లో

కన్నుల పండువగా బ్రహ్మంగారి రథోత్సవం

- అశేష భక్తుల మధ్య బ్రహ్మంగారు గోవిందమాంబ మాడవీధుల్లో ఊరేగింపు
- ప్రారంభించిన ఆర్డీఓ, డీఎస్పీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332వ ఆరాధన గురు పూజ మహోత్సవాల సందర్భంగా ఈ నెల 4వ తేదీ నుండి అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మంగారి ఆలయ ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు ప్రత్యేక పూజలు గుడి ఉత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగానే గురువారం ఉదయం తెల్ల వారుజాము వీరబ్రహ్మేంద్ర సుప్రభాత సేవ, నామ సంకీర్తన గుడి ఉత్సవాలు సాయంత్రం అంగరంగ వైభవంగా బ్ర హ్మంగారి రథోత్సవం భక్తుల కనులు పండగ రథోత్సవ కార్యక్రమం చేపట్టారు.

2 లో

ఇంటర్ సప్లిమెంటరీ పగడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు తెలిపారు. గురువారం ఉదయం కలెక్టరేట్లోని జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్‌లో ఇంటర్మీడి యట్, జిల్లా

2 లో

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణదేవరా ఇళ్లు ప్రారంభం

- రిబ్బన్ కట్ చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-నందలూరు: నందలూరు మండలం కుమ్మర పల్లి గ్రామంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.శివరామకృష్ణదేవరా నూతన గృహాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య రిబ్బన్ కట్‌చేసి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ శివరామకృష్ణదేవరా తన నూతన గృహంలో సుఖ సంతోషాలతో జీవించాలని అలాగే పేదల సమస్యల పట్ల అనునిత్యం వారి పక్షాన నిలబడి పోరాటాలు చేయాలని వారి ఇంటి వద్దకు సమస్యపై ఎవరు వచ్చినా వారి సమస్యను పరి ష్కరించే దిశగా

2 లో

కన్నుల పండువగా బ్రహ్మంగారి రథోత్సవం

ఈ కార్యక్రమానికి బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్, బ్రహ్మంగారిమఠం ఇంచార్జ్ తాహశీల్దార్ రాజనర్సింహ నరేంద్ర, ఆలయ ఫిట్ పర్సన్ బాలాజీ పర్యవేక్షణలో దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో వైభవంగా బ్రహ్మంగారి రథోత్సవాన్ని బ్రహ్మంగారు గోవింద మాంబ మాడవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తుల అశేష జనం మధ్య వైభవంగా నిర్వహించారు. జై వీర బ్రహ్మేంద్ర స్వామి జై గోవింద మాంబ అంటూ మాడవీధుల్లో మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో బ్రహ్మం స్వామి స్లొగన్స్‌తో కలిసి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ భారీ పోలీస్ బందోబస్తుతో ఏర్పాటు చేశారు. అదేవిధంగా జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశాల మేరకు బ్రహ్మంగారి మఠం వైద్యాధికారులు ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేకంగా పారిశుద్ధ కార్యక్రమాలను వారి సిబ్బంది ద్వారా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఫైర్ శాఖ అధికారులు అన్ని శాఖల అధికారులు హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలు ఉద్దేశించి భక్తులకు అన్నదాన కార్యక్రమాలను సత్రాలలో నిర్వహించారు. భక్తుల కొరకు బ్రహ్మంగారిమఠం ఆలయ ఫిట్ పర్సన్ భక్తులకు ప్రత్యేక వసతులు కల్పించారు.

ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొంటాం..!

మొదటి పేజీ తరువాయి

పెంపొందించిందన్నారు. మెట్ల మార్గం ద్వారా మరి ప్రమాదంలో గాయపడిన వారిని హుటాహుటిన ప్రమాద స్థలానికి సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వైద్య శిబిరాలకు తరలించి ప్రథమ చికిత్స అందించిన తీరు.. ప్రజల్లో మంచి అవగాహనను ఇలాంటి మాక్ డ్రిల్ ద్వారా విపత్కర పరిస్థితుల్లో సంభవించే పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలపై ప్రజలకు చక్కటి సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అలారం మోగినప్పుడు ఏ విధంగా స్పందించాలో.. సేఫ్ జోన్‌కు ఎలా చేరుకోవాలో తెలిపాయి. రోప్ ల సాయంతో భవనాలపై నుంచి కిందకు ఎలా దిగాలో చేసి చూపించాయి. ఈ క్రమంలో ఎస్.డి.ఆర్.ఎఫ్. ప్రత్యేక వాహనంలో ఉండే పరికరాల వినియోగం, వాటితో ప్రమాదం నుంచి ఎలా తప్పించుకోవచ్చో ఎస్.డి.ఆర్.ఎఫ్. అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. ఈ మాక్ డ్రిల్ లో భాగంగా నిర్వహించిన ఆపరేషన్లలో సివిల్ డిఫెన్స్, అగ్నిమాపక, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డి.ఆర్.ఎఫ్., పోలీసు, కేఎంసీ, రెవెన్యూ, సివిల్ సప్లైస్, వైద్య శాఖ, పలువురు వాలంటీర్లు భాగస్వామ్యమవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమాలను జేసీ అదితిసింగ్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డిఎస్పీ.వెంకటేశ్వర్లు, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు దగ్గరుండి పర్యవేక్షించగా.. పలువురు పోలీసు, ఆర్పీఎఫ్, మెడికల్, జిల్లా అధికారులు, రెవెన్యూ, కెఎంసి, ఆ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించండి

కలిసి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. నూతన కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాన్ని రాయచోటిలో త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా, శ్రీనివాసపురం వద్ద నిర్మాణంలో ఉన్న రిజర్వాయర్ పనులు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో, హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) పథకం కింద రూ.290కోట్ల నిధులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే రాయచోటి నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు. అంతేగాక, రాయచోటి నియోజకవర్గంలో మిగిలిన మున్సిపాలిటీల్లో నెలకొన్న సాగునీటి సమస్యలపై కూడా మంత్రి చంద్రబాబు నాయుడికి వివరించి, తక్షణ పరిష్కారం కోసం నిధుల కేటాయింపు జరగాలని కోరారు. ఈ అభ్యర్థనలు అన్నింటి ద్వారా వెనుకబడిన రాయచోటి నియోజకవర్గంతో పాటుగా, నూతన జిల్లా అభివృద్ధికి పునరుజ్జీవనం లభిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

ఘనంగా అద్వైత్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండల కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్డులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఎదురుగా రాంనగర్‌లో నివాసం ఉంటున్న ఆల్విన్ విశ్రాంత ఉద్యోగి ఎడిక రామచంద్రయ్య సతీమణి అమ్మణ్ణమ్మ తనయులు శ్రీకాంత్ సతీమణి లక్ష్మిదేవి కుమారుడు అద్వైత్ కుమార్ మొదటి సంవత్సరం పుట్టిన రోజు వేడుకలు ఉత్సాహ భరితంగా ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. రామ చంద్రయ్య అభిమానులు ఉపాధ్యాయులు మందపాటి శంకరయ్య, బొడ్డుబోయిన రాజగోపాల్, కంపరాజు శ్రీనివాసరాజు, పాత్రికేయులు వంకర సుబ్రమణ్యం, ఎడికి సురేష్ తదితరులు పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని అద్వైత్ కుమార్ ను హృదయ పూర్వకంగా అభినందించి ఆశీర్వదించారు. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామలయంలో గురువారం మధ్యాహ్నం అద్వైత్ కుమార్ పేరిట అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమానికి పేదలు పెద్ద ఎత్తున వచ్చారు. వచ్చిన వారిని అదుపు చేయడం సాధ్యం కాలేదు.

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణదేవరా ఇల్లు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

అడుగులు వేయాలని కష్టమని అని వచ్చేవారికి చేయూతగా నిలబడాలని ఫలానా ఇంటికి వెళ్లడం ద్వారా మన సమస్యలు విని పరిష్కారం దిశగా అడుగులు వేస్తారని మన కు చేయూత ఇస్తారని ధైర్యం ఈ గృహం ఇవ్వాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నంసింహులు, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ వెంకటశివ, అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, కార్యవర్గ సభ్యులు సిద్దిగల శ్రీనివా సులు, సుధీర్ మురళి చిన్నయ్య రైతు సం ఘం జిల్లా కార్యదర్శి వంగిమల రంగారెడ్డి బాలకృష్ణారెడ్డి సిపిఐ నాయకులు కృష్ణ చైతన్య రాజశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పండుగలమని, మహిళా స మాఖ్య జిల్లా అధ్యక్షురాలు సరోజనమ్మ, సిపి ఐ నాయకులు సికిందర్ నాగమ్మ హరి నాగేశ్వరరావు బాలకృష్ణారెడ్డి సిపిఎం జిల్లా నాయకులు చిట్వేలి రవికుమార్‌లతో పాటు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

విద్యాశాఖ కమిటీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 37పరీక్షా కేంద్రాలలో మొత్తం 13,978మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. ఈ నెల 12 నుంచి 20వ తేది వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు, ఉదయం 9 నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున పరీక్షకు హాజరు విద్యార్థిని విద్యార్థులు నిర్ణిత సమయంలోగా పరీక్షా కేంద్రానికి రావాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాలను భద్రపరిచిన స్ట్రోరేజ్ పాయింట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సూచించారు. అలాగే పరీక్షలు జరిగే రోజు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి డిజిటల్ ఇన్స్ట్రుమెంట్స్ లేదా మొబైల్ ఫోన్స్ అనుమతించబడవు. కావున విద్యార్థిని విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎటువంటి సందర్భంలో మొబైల్ ఫోన్స్ తీసుకొని రాకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఎవరైనా విద్యార్థిని విద్యార్థులు అస్వస్థకు గురైన యెడల ప్రాథమిక చికిత్స అందించేలా కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, డిఈఓ, పోలీసు, రెవెన్యూ, ఆర్టీసీ, మెడికల్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆర్అండ్ బి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా అజెండా అంశాలలో 2023, 2024లో జరిగిన ఇంటిగ్రేటెడ్ రోడ్డు ప్రమాదాల డేటా విశ్లేషణ, 3 కంటే ఎక్కువ మరణాలపై ఉమ్మడి తనిఖీ అంశాలపై సమీక్షించారు. 2025-26లో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులలో బ్లాక్ స్పాట్లను గుర్తించి, సరిదిద్దడానికి కార్యాచరణ ప్రణాళికను అమలు పరచడం, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు పరిహారం, గత రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇందులో 2023లో మొత్తం 699 ప్రమాదాలు జరుగగా, ఇందులో 325 ప్రాణాంతకం కేసులు, 374 ప్రాణాంతకం కానివి, 367 మరణాలు, 910 మంది గాయపడినట్లు తెలిపారు. అలాగే 2024లో మొత్తం 649 ప్రమాదాలు జరుగగా, ఇందులో 316 ప్రాణాంతకం కేసులు, 333 ప్రాణాంతకం కానివి, 356 మరణాలు, 825 మందికి గాయాలయ్యాయి అన్నారు. అలాగే 2025లో ఇప్పటివరకు మొత్తం 253 ప్రమాదాలు జరుగగా, ఇందులో 112 ప్రాణాంతకం కేసులు, 141 ప్రాణాంతకం కానివి, 123 మరణాలు, 272 మంది గాయపడినట్లు నివేదికలు సూచిస్తున్నాయని, ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రత్యేక దృష్టి సారించి రోడ్లలో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరిగిందన్నారు. సమావేశ ప్రారంభంలో ఆయా శాఖల అధికారులు రోడ్డు భద్రత అజెండా అంశాలలో తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్కు వివరించారు. 2024లో మొత్తం 1476 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా, 2025లో ఇప్పటి వరకు 745 నమోదు అయినట్లు తెలిపారు. 2025లో జనవరి నుండి ఏప్రిల్ వరకు ఉల్లంఘన వారీగా 42వేల కేసులకు మోటారు వాహనాల చలాన్లు జారీ చేసినట్లు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు హిట్ అండ్ రన్ కేసులు పెద్ద వాహనాలు, లారీ డ్రైవర్లకు రాత్రి వేళల్లో 9.30 నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు టోల్ గేట్ల వద్ద వాష్ అండ్ గో కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, ఆర్డీవో శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ ఎం వెంకటాద్రి, ఆర్ అండ్ బి జిల్లా అధికారి సహదేవ రెడ్డి, జిల్లా రవాణా అధికారి ప్రసాదు, ఎంవీఐలు, పోలీస్ శాఖ అధికారులు, డిఎస్పీలు, ఎన్హెచ్ఏఐ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-సుండుపల్లె: వీరబల్లె మండలం మట్లి గ్రామం,పెద్దూరుకు చెందిన వడ్డమూడి కుమార్ గారి కుమారుడు యువరాజ్ నాయుడు యొక్క వివాహము ఒడివీడు గ్రామం ఆంజనేయ స్వామి గుడిలో జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన వీరబల్లె ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపీపీ గారితో పాటు తాటిగుంట్లపల్లి సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి, నరేంద్ర నాయుడు, ప్రభాకర్ నాయుడు, రెడ్డి పలువురు వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

అంజన్న దర్శన భాగ్యం ఎప్పుడో మరి.. ?

- నాలుగున్నరేళ్లుగా అసంపూర్తి నిర్మాణం - నిరుత్సాహపడుతున్న భక్తులు

విశాలాంధ్ర-వేంపల్లి: వారాలుకాదు.. నెలలు కాదు.. సంవత్సరాలు గడుస్తున్నా అంజన్న ఆలయ నిర్మాణం పూర్తికాలేదు. పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం మారెళ్లమడక పంచాయతీలో వెలసిన వీరాంజనేయస్వామి దర్శన భాగ్యం ఎప్పుడు కలుగుతుందోనని భక్తులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. నాలుగున్నరేళ్లుగా అసంపూర్తి నిర్మాణం భక్తులను నిరుత్సాహానికి గురిచేస్తోంది. ఎప్పటికి పూర్తవుతుందో అన్న ప్రశ్నకు అధికారుల వద్ద సమాధానంలేదు. కడప జిల్లాలో ప్రసిద్దపుణ్యక్షేత్రాలల్లో గండిక్షేత్రం ఒకటి. ఈ ఆలయానికి పురాతన చరిత్ర ఉంది. ఇక్కడ వెలసిన వీరాంజనేయస్వామి వారికి ప్రతి ఏటా శ్రావణమాసంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. శ్రావణమాసంలో స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు విచ్చేస్తారు. ప్రాచీన కాలము నాటి గండి క్షేత్రం వెలసి ఉంది. ఆలయానికి పురాతన చరిత్ర కూడా ఉంది. పురాతన కాలం నుంచి వీరాంజనేయస్వామి భక్తుల నీరాజనాలు అందుకుంటున్నారు. ఈ ఆలయం టిడిపి కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అంచలంచలుగా అభివృద్ధి చెందింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గండి క్షేత్రంలో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో మొత్తం రూ. 20 కోట్ల వ్యయంతో ఆలయం అభివృద్ధికి అప్పటి ముఖ్యమంత్రి జగన్ సంకల్పించారు. అభివృద్ధితోపాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అప్పటి సీఎం జగన్ సంకల్పించారు. ఆలయ పునరుద్ధరణ పనుల నిమిత్తం 2021అక్టోబర్ నెలలో గుడి తలుపులు మూశారు. అయితే భక్తుల కోరిక మేరకు చెక్కతో రూపొందించిన హనుమ తుడి ప్రతిమను నెలకొల్పారు. జగన్ పాలన పూర్తయ్యే వరకు ఆలయం అసంపూర్తిగానే ఉంది. కాగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారం చేపట్టి దాదాపు 11నెలలు కావస్తున్నా ఆలయ నిర్మాణంలో ఆవగింజంత అభివృద్ధి కూడా కన్పించలేదని భక్తులు గగ్గోలు పెడుతున్నారు. ఇదిలావుండగా రెండు వారాల క్రితం ఆలయ అభివృద్ధి కోసం ప్రొద్దుటూరు విచ్చేసిన దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆలయ అధికారులు కలుసుకున్నారు. సుమారు రూ.10కోట్లు నిధులు విడుదల చేయాలని మంత్రిని అధికారులు కోరారు. ఇందుకు మంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఇటీవల నాలుగు రోజుల క్రితం బిజెపి నాయకులు కూడా గండిక్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వారు ఆలయ అధికారులకు విన్నవించారు. మరి అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందో దేవుడికే తెలియాలి. గట్టిగా రెండునెలలు గడిస్తే శ్రావణమాసం రానుంది. మరి ఈ ఏడాది శ్రావణ మాసోత్సవాలకు ఆలయ నిర్మాణం పూర్తవుతుందా అంటే స్పష్టతలేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ఆలయ నిర్మాణాన్ని యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని భక్తులు కోరుతున్నారు.

ఉపశమనం కలిగిస్తున్న మజ్జిగ చలివేంద్రం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ఉపశమనం కలిగిస్తోంది. వీరపునాయునిపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండి రామకృష్ణారెడ్డి పులివెందుల పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేసి, పదవివిరమణ పొందారు. అనంతరం పులివెందుల పట్టణంలో ముద్దనూరు రోడ్డులోని బికెఆర్ ఎమ్ డిగ్రీ కళాశాలను స్థాపించి విద్యార్థులకు ఉన్నత విద్యనందించారు. ఆయన సతీమణి బండినాగరత్నమ్మ 2020 ఏప్రిల్ 9న కరోనా సమయంలో అనారోగ్యంతో మరణించారు. నాగరత్నమ్మ సోదరుడు వేముల మండలం నల్లచెరువుపల్లికి చెందిన వైసిపి నేత, వేముల మాజీ ఎంపిపి రామిరెడ్డి జనార్దన్ రెడ్డి కూడా తన సోదరి మరణించిన కొద్దిరోజులకే కరోనాతో పోరాడి, తరలిరాని లోకాలకు వెళ్లారు. ఈ అన్నాచెల్లెళ్ల స్మారకార్థం ఏదైనా ఒక మంచి సేవాకార్యక్రమం చేపట్టాలని రామకృష్ణారెడ్డికి నిర్ణయానికి వచ్చారు. ప్రతి ఏడాది తనసతీమణి వర్థంతి రోజైన ఏప్రిల్ 9 నుండి మే 8 వరకు ఒక నెలరోజులపాటు నాణ్యమైన చల్లని మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేశారు. స్వర్గలోకంలో ఉన్న అన్నాచెల్లెళ్ల ఆత్మశాంతికేలా 2021 ఏప్రిల్ 9 నుండి చలివేంద్రం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. బండిరామకృష్ణారెడ్డి ఎవరివద్ద కూడా ఎటువంటి విరాళాలు సేకరించకుండా, ఎవరి భాగస్వామ్యాన్ని స్వీకరించకుండా, తానేస్వయంగా ప్రతియేడాది మూడు లక్షలకు పైగా వ్యయాన్ని భరిస్తూ, ఈ మహత్కార్యాన్ని చేపట్టడం హర్షనీయమని పలువురు వ్యాఖ్యానించారు. ఆయన కుమారులు బండి ప్రదీప్ రెడ్డి, బండి కృష్ణ కిషోర్ రెడ్డి, మనవడు బండి వంశీకృష్ణారెడ్డి తదితరులు కూడా ఈసేవాకార్యక్రమంలో ముఖ్య భూమిక పోషించారు. నెలరోజులపాటు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం గురువారంతో ముగిసింది. నెలరోజుల పాటు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రానికి అన్ని విధాలా సహకరించిన ప్రతి ఒక్కరికీ బండి రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఎంఎస్ఎంఈ పారిశ్రామిక వాడ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: మండలం తాటిగుంట పల్లి దగ్గర ఏపీఐఐసీ లేఅవుట్‌లో ఎంఎస్ఎంఇ పారిశ్రామిక వాడను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఏపీఐఐసీ ఎంఎస్ ఎంఈ పారిశ్రామిక వాడ పార్కు ను విచ్చేసిన నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డికు కంభం నిరంజన్‌రెడ్డి, శ్రీహరి రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి కలిసి పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికు గజ పూలమాలతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు. ఈ పారిశ్రామిక వాడలతో పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన పరిస్థితులు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వాడ అన్న నినాదంతో కొత్తశకానికి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకం వహిస్తుందని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేయాలన్న ఉద్దేశంతో 175నియోజకవర్గాల్లో ఎమ్ ఎస్ఎంఇ పారిశ్రామిక వాడలను ప్రారంబించి అన్ని ప్రాంతాల నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి పథంలో నడిపించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఏసి సంబంధిత అధికారులు శ్రీసత్యమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు ధరణి హోటల్ యజమానులు పులి సత్యనారాయణ రెడ్డి, చింతపర్తి సర్పంచ్ శేషాద్రి రెడ్డి, తాటిగుంటపాలెం సర్పంచ్ నగేష్, సురేష్ కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సత్యంరెడ్డి, దొరబాబురెడ్డి, ఎంపీడీవో మనోహర్‌రాజు, రాష్ట్ర కురువ సంఘం డైరెక్టర్ వల్లిగట్ల రమణ, వాల్మీకిపురం టిడిపి మండల అధ్యక్షుడు గుర్రం మల్లికార్జున్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కోసూరు చంద్రమౌళి, మాజీ సర్పంచ్ రాజేంద్ర ఆచారి, సీనియర్ అసిస్టెంట్, చక్రపాణి, టిడిపి, బిజెపి, జనసేననాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

ఈనెల 12,13 తేదీల్లో గాలివీటమ్మ తిరుణాల

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని పవిత్ర కుషావతీ నదీ తీరాన వెలసిన గాలివీటమ్మ తిరుణాల ఈనెల 12,13 తేదీల్లో జరుపుటకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 12వ తేదీ సోమవారం సిద్దాలకుడు నైవేద్యంతో తిరుణాల మహోత్సవానికి అంకురార్పణ చేసి,అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,విశేష పూజలతో విద్యుత్ కాంతులతో మిరిమిట్లు గొలిపే చాందినీబండ్ల ఊరేగింపుతో నిండు తిరుణాలగా మారుతుంది.13 వతేదీ ఉదయం స్త్రీలు బోనాల రూపంలో మొక్కులు చెల్లించుకుని, అసాధుని కథతో తిరుణాల ఘట్టం చివరి అంకానికి చేరుకుంటుందన్నారు. అందులో భాగంగా ఈనెల 7 వ తేదీ నుండి 11వ తేదీ వరకు అమ్మవారి సోలేం గ్రామాల్లో తిప్పనున్నట్లు వారు తెలిపారు.

వైద్యారోగ్య శాఖ ఉద్యోగులందరి సర్టిఫికేట్లు పునఃపరిశీలన చేయాలి

- ప్రైవేటు ఆసుపత్రుల మెడికల్ మాఫియాని అరికట్టాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్: ప్రభుత్వ వైద్యశాలలో నకిలీ ఉద్యోగులను పసిగట్టి విధుల నుంచి తొలగించి అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రుల మెడికల్ మాఫియాని అరికట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా వైద్యశాఖ అధికారి కార్యాలయంలోనే నకిలీ సర్టిఫికెట్లతో విధులు నిర్వహిస్తున్న సూపర్ వైజర్ ను నాలుగేళ్లుగా గుర్తించలేకపోవడం బాధాకరం. ఈ విధంగా జరగడం వలన నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ సొమ్ము నకిలీ సూపర్ వైజర్ జీతాల రూపంలో ఇవ్వడంతో ప్రభుత్వ సొమ్ము బుగ్గిపాలు అయిందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా వేల్లో ప్రైవేట్ హాస్పిటల్లు ఉన్నాయని ఇవే కాకుండా ఆర్.ఎం.పి డాక్టర్లు క్లినిక్‌లు పెట్టుకొని వచ్చీ రాని చదువులతో ప్రజలను మోసం చేస్తున్నారని ప్రైవేటు ఆసుపత్రిలో అయితే ఒపి నుండి మొదలు పేషెంట్ డిశ్చార్జ్ అయ్యేవరకు హాస్పటల్ సిబ్బంది,డాక్టర్ ఫీజు, ల్యాబ్టెస్టులు, మెడిషన్ పేరుతో వేల్లో డబ్బులు వసూలు చేస్తూ కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా పేద ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చుకు తింటున్నారనీ ఆయన అన్నారు. జిల్లా కేంద్రంలో కొన్ని హాస్పిటల్లు ల్యాబ్ టెస్టుల్లో ఒక్కో టెస్టుకు ఒక్కో అమౌంట్‌తో బోర్డులు పెట్టి మరి డబ్బులు డిమాండ్ చేస్తూ పేద ప్రజల రక్తాన్ని జలగల్లా ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యం పీల్చుకు తింటుందని ఆయన పేర్కొన్నారు. దీనికి కారణం జిల్లా వైద్య శాఖ అధికారి ప్రైవేటు ఆసుపత్రులపై పర్యవేక్షణ లేని కారణంగానే ఈ విధంగా ప్రైవేటు డాక్టర్లు చేస్తున్నారని, అదేవిధంగా సొంత కార్యాలయంలోనే నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం చేస్తుంటే గుర్తించలేని జిల్లా వైద్యాధికారి జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్ల దందాను ఏ విధంగా పసిగడతారని ఆయన ఎద్దేవా చేశారు. నకిలీ సర్టిఫికేట్ ఉద్యోగి విషయంలో జిల్లా వైద్య శాఖాధికారి నిర్లక్ష్యమే అని దీని పట్ల వైద్యాధికారి నీ భాద్యుని చేస్తూ అధికారిపై విచారణ చేసి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి చర్యలు తీసుకోవాలని, జిల్లాలో వైద్యాధికారి కార్యాలయంలో మరియు రిమ్స్ లో మరియు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న సిబ్బంది యొక్క సర్టిఫికెట్లను పున పరిశీలన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా సమితి జిల్లాలోని అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు శివతేజ, అరుణ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ట్యాంకర్ల ఏర్పాటు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్‌కాలనీలో తాగునీటి కోసం తాత్కాలికంగా ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. రాజీవ్‌నగర్‌కాలనీలో తాగునీటి సమస్య ఉందన్న విషయం తెలుసుకున్న సర్పంచ ఆర్ శ్రీనివాసులు స్పందించారు. తాత్కాలికంగా దాహార్తిని తీర్చేందుకు ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించగా ఆ మేరకు అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రాజీవ్ నగర్‌కాలనీలో మంచినీటి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. శాశ్వత పరిష్కారం దిశగా బోరులో మరిన్ని పైపులు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. గండిరోడ్డులో తాగునీటి మరమ్మతుల పనులను పర్యవేక్షించానన్నారు. స్వచ్చమైన తాగునీరు అందిస్తానని కాలనీ వాసులకు హామీనిచ్చారు.

కొత్తూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురు దుర్మరణం

విశాలాంధ్ర-వేంపల్లి: రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన కడప జిల్లా పెండ్లిమర్రి మండలం కొత్తూరు వద్ద గురువారం చోటు చేసుకుంది. బైకుపై వెళ్తున్న వారి కంటైనర్ ఢీకొనదంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వేంపల్లె పంచాయతీ శ్రీరామ్‌నగర్‌కు చెందిన బాలయ్య, అలాగే రాజీవ్‌నగర్‌కాలనీకి చెందిన మల్లికార్జున, అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన మల్లికార్జునలు బైకుపై వేంపల్లె నుంచి కడపకు బైకుపై బయలుదేరారు. పెండ్లిమర్రి మండలం కొత్తూరు గ్రామ సమీపంలోకి వచ్చేసరికి కంటైనర్ ఢీకొనింది. ఈ దుర్ఘటనలో ఇరువురు అక్కడిక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి వేంపల్లె ప్రభుత్వాసుపత్రిలో మరణించాడు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై ఆరా తీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

వేతనాల కోసం రోడ్డెక్కిన కార్మికులు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలో వేతనాల కోసం పంచాయతీ కార్మికులు రోడ్డెక్కారు. తమకు వేతనాలు చెల్లించాలంటూ గురువారం పంచాయతీ కార్యాలయం ఎదుట వారందరూ నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు నెలలుగా తమకు వేతనాలు చెల్లించ లేదన్నారు. వేతనాలు చెల్లించని కారణంగా కుటుంబ పోషణ భారమవుతోందని తెలిపారు. ఇదిగో అదిగో అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఐదు నెలలుగా ఇంతవరకు పైసా కూడా చెల్లించలేదని ఆరోపించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తమ పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికే పూట గడవని రోజులు కూడా గడిపామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు జోక్యం చేసుకున్నా అధికార యంత్రాంగంలో చలనం లేదని వారు పేర్కొన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని లేదంటే నిరవధిక సమ్మెకు దిగుతామని వారు హెచ్చరించారు.

ప్రకృతి వ్యవసాయంపై సమన్వయ సమావేశం

విశాలాంధ్ర-రామాపురం: మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం ప్రకృతి వ్యవసాయం పైన వ్యవసాయ శాఖ, వెలుగు డిపార్ట్మెంట్, ప్రకృతి వ్యవసాయ డిపార్ట్మెంట్ సమన్వయంతో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో నాగమణి మాట్లాడుతూ రాబోయే తరాల కోసం కెమికల్ ను తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకుపోవాలని అన్నారు. మండల పరిధిలో ఉన్నటువంటి 30 వివో ల అధ్యక్షులు.అనిమీటర్స్, సీసీ లు సచివాలయం విఏఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం రామాపురం మండల మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్క రైతు కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలంటే ఖచ్చితమైనటువంటి ప్లానింగ్ ఉండాలని అన్నారు.ఈ ప్లానింగ్ వచ్చే సీజన్ నుంచి సమ్మర్ వరకు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025 - 26 చేయడం కోసం అందరికీ అవగాహన కోసం ఈ సమావేశం నిర్వహించారని తెలిపారు. ముఖ్యంగా రైతులు రసాయన వ్యవసాయం ద్వారా అధిక ఖర్చులతో పాటు ఆరోగ్యాలు కూడా చాలా దెబ్బతింటున్నాయని రైతులకు అధిక ఖర్చులు తగ్గించి దిగుబడిని పెంచాలని, అదేవిధంగా మోనోక్రాప్ కాకుండా చాలా రకాలైనటువంటి వివిధ విభిన్న పంటలతో ముందుకెళ్లాలని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పి ఎం డి ఎస్ సీడ్ని విత్తన గుళికలుగా ఏ విధంగా తయారు చేసుకోవాలని డెమో చేసి చూపించడం జరిగింది.. వెలుగు ఏపీఎం దేవసేన మాట్లాడుతూ రసాయనక వ్యవసాయం వల్ల షుగరు .బీపీ లతోపాటు క్యాన్సర్ కూడా వస్తుందని ఇవి తగ్గాలంటే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. మండల యాంకర్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఏ గ్రేడ్ మోడల్స్ ఏటీఎం మోడల్స్ ఏ విధంగా పెట్టుకోవాలని తెలియజేయడం జరిగింది. సూరం శ్రీదేవి మాట్లాడుతూ జీవో వై వివిధ పంటలు వేసుకుంటే అధిక లాభాలు ఉంటాయని తెలియజేశారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో మార్పులకు అనుగుణంగా ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలియజేశారు. ఉత్తమ రైతులు శ్రీదేవి మరియు రమాదేవి కు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వెలుగు సీసీలు, విఓఏలు, విఓ అధ్యక్షులు, సచివాలయం విఏఏలు, ఏఈఓలు కవిత, ప్రభంజని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విఆర్ఎలకు ప్రభుత్వం పే స్కేల్ ఇవ్వాలి

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ మండలం తహాశీల్దార్ కార్యాలయం ఆవరణంలో గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) ల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ మాట్లాడుతూ 9 సం.గా విఆర్ఏలకు వేతనాలు పెంచలేదని కేవలం 10,500 /- రూ. మాత్రమే జీతం వస్తుందని ఇది కుటుంబ పోషణకు ఏ మాత్రం సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ధరలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం వీఆర్ఏలకు వెంటనే పే స్కేల్ అమలు పరిచి వీఆర్ఏలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సంవత్సరాల తరబడి రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న వీఆర్ఓ. అటెండర్. డ్రైవర్. వాచ్ మెన్. చైన్ మెన్. ప్రమోషన్లు అర్హులైన వీఆర్ఏలకు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతన కార్యవర్గ ఏర్పాటు చేశారు గౌరవ అధ్యక్షులుగా ఆనంగి వెంకటసుబ్బయ్య బద్వేల్ మండలం నూతన అధ్యక్షుడిగా రాగే గురవయ్య ప్రధాన కార్యదర్శిగా మేడేపల్లి రాజేష్ కుమార్ ఉపాధ్యక్షులుగా చిట్టి నాగరాణి. ట్రెజరర్ గా ముమ్మనబోయిన వెంకటనారాయణ. సహాయ కార్యదర్శిగా. గూడూరు గుర్రప్ప ఆరు మంది కమిటీ సభ్యులతోలతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బద్వేలు: గానుగ పెంట నుండి ఆర్టీసీ బస్సులో పట్టణానికి వచ్చిన గంధం శెట్టి నరసింహులు అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన బద్వేలు పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... ఇరిగేషన్ శాఖలో వాచ్మెన్గా పనిచేస్తున్న గంధం శెట్టి నరసింహులు (70) కొన్ని సంవత్సరాలు క్రితం రిటైర్డ్ అయ్యారు, పనుల కోసం ఈరోజు ఉదయం గానుగ పెంట నుండి ఆర్టీసీ బస్సులో బయలుదేరి బద్వేల్ కు వచ్చారు, అయితే ఆర్టీసీ బస్టాండులో బస్సు దిగి అతనుఅక్కడినుండి ప్రధాన రహదారి వెంబడి నడుచుకుంటూ వెళ్తుండడంతోబస్టాండ్ లో నుంచి బస్సు మరల గానుగ పెంటకు బయలుదేరి వస్తూ ఉండగా మలుపు తిరిగే వద్ద అదే వ్యక్తిపై ఫ్రింట్ టైర్ ఎక్కడంతో మృతుడు నరసింహులు అక్కడికక్కడే మృతి చెందారు, దీంతో 20 నిమిషాలపాటు పూర్తిస్థాయి లో ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న బద్వే ల్ అర్బన్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సును పోలీస్ స్టేషన్కు తరలించి ట్రాఫిక్ యధావిధిగా వాహనాలు వెళ్లే విధంగా పోలీసులు చొరవ తీసుకున్నారు.

సంఘటన స్థలానికి చేరుకున్న డిఎం

చల్లగిరిగెల, గానుగ పెంటకు వెళ్లే ఆర్టీసీ బస్సు డిపో నుండి ప్రధాన రహదారి మలుపు వద్ద రోడ్డు ప్రమాదానికి గురై ఈ ఘటనలో ఓ వృద్ధుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆర్టీసీ డిఎం నిరంజన్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన కారణాలను అడిగి తెలుసుకున్నారు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కిషోర్ బాలిక అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అర్బన్ రాజారెడ్డి వీధిలోని అంగన్వాడి సెంటర్లో గురువారం ఏసిడిపిఓ సుగుణ కిషోర్ బాలిక వికాస్ సమ్మర్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 2వ తేదీ నుండి 12వ తేదీ వరకు సెషన్లుగా అన్ని సచివాలయాల్లో అన్ని అంగనవాడి కేంద్రాల యందు మహిళా సంరక్షణ కార్యక్రమంను ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యం రుతుక్రమ పరిశుభ్రత వంటి వాటిపై కౌమార దశలో వచ్చే సమస్యలపై అవగాహన కల్పించబడినని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

పాలకొండ్రాయుడికి శ్రీసాయి విద్యాసంస్థల అధినేత నివాళి

విశాలాంధ్ర-రాయచోటి: మాజీ పార్లమెంటు, అసెంబ్లీ సభ్యుడు, సుదీర్ఘకాల రాజకీయ జీవితాన్ని గడిపిన నేత సుగవాసి పాలకొండ్రాయుడు పరమపదించిన సందర్భంగా ఆయన పార్థివ దేహానికి శ్రీ సాయి విద్యాసంస్థల అధినేత కేపీవి సుబ్బయ్య ఘన నివాళి అర్పించారు. పాలకొండ్రాయుడి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజాసేవకు ఆయన అంకితంగా పని చేశారనీ, ఆయన సేవలు చిరస్మరణీయమవుతాయనీ గుర్తు చేశారు. పాలకొండ్రాయుడి కుటుంబ సభ్యులకు, బంధువులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆంగ్ల పదజాల ఆటలతో వేసవినోదం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కడప నగరంలోని కొండయ్య పల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ జిల్లా కార్యదర్శి అమీరుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం కార్యక్రమంలో ఆంగ్ల పదజాలంతో ఆటలాడించడం క్విజ్ నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగిందని రిసోర్స్ పర్సన్ గా వచ్చిన ఉపాధ్యాయురాలు వీణ పల్లవి తెలియజేశారు. ఆంగ్ల భాషను నేర్చుకొనుటకు పిల్లలు ఇబ్బంది పడకుండా ఆటల ద్వారా పాటలు ద్వారా క్విజ్, పజిల్స్ మొదలయిన పద్ధతులతో ఉత్సాహ వాతావరణంలో ఆంగ్లాన్ని పిల్లలకు నేర్పించవచ్చని ఆమె అన్నారు. కెన్, కెనాట్ సెంటెన్సెస్ టేబుల్ ద్వారా 200 పదాలు చదవడం, వ్రాయడం నేర్పించడం జరిగిందని అన్నారు. చివరిగా క్విజ్ నిర్వహించి స్వయంగా బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని పిల్లలు చాలా ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారని చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, సిబ్బంది రమణ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల నిరసన

విశాలాంధ్ర-బద్వేలు: ఎంఎల్ హెచ్పిల వ్యా ఖ్యల పట్ల ఏఎన్ఎంలు నిరసన కార్యక్రమాన్ని గురువారం బద్వేలు సురేంద్ర నగర్లో నిర్వ హించారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో కీలకంగా పనిచేస్తూ,తల్లీ బిడ్డల ఆరోగ్యం కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఏఎన్ఎంలను సూపర్వైజర్లను కించపరిచేలా వ్యాఖ్యానించిన ఎంఎల్ హెచ్పీలు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు బద్వేలులోని సురేంద్రనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యుడు శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్హెచ్పిలు వారి సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి, పరిష్కరించుకోవాలని, అందుకు మేము కూడా సహకరిస్తామన్నారు. అలా కాకుండా రెగ్యులర్ ఏఎన్ఎం, సూపర్వైజర్లపై అవగాహన లేకుండా నోరు పారేసుకోవడం మంచిది కాదన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఏఎన్ఎంలపాత్ర చాలా కీలకమని అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రులు కూడా గౌరవించారని, అది తెలుసుకోకుండా ఏఎన్ఎం లని ఎటువంటి పనులు చేతకావని, కనీసం ఇంజక్షన్ కూడా వేయలేరంటూ అహంకారంగా మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. సూపర్వైజర్లను అనే స్థాయి వారికి లేదన్నారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా వచ్చిన మీరు ప్రభుత్వంతో పోరాడి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే మా రెగ్యులర్ సిబ్బంది మీద పెత్తనం చేయాలని చూస్తే ఒప్పుకునేది లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్లుగా చెప్పుకుంటూ ఏఎన్ఎంలు కేవలం పదో తరగతి మాత్రమే చదివారని మేము చాలా పెద్ద చదువులు చదివామని ప్రజల్లో చెప్పుకోవడం జరుగుతోందన్నారు.కేవలం బీఎస్సీ నర్సింగ్ మాత్రమే చేశారన్న విషయం మరచిపోవద్దని గుర్తుచేశారు.మరోసారి మా హెల్త్ రెగ్యులర్ స్టాఫ్ మీద నోరు జారితే మేము కూడా కఠినంగానే జవాబు ఇస్తామన్నారు. ఏఎన్ఎంస్థాయి నుండి అంచలంచెలుగా ప్రమోషన్ల తీసుకుని సూపర్వైజర్లుగాసిహెచ్ ఓలుగాఉన్నామన్నారు.అనుభవంతో కూడిన ప్రమోషన్ల వస్తే మీరు బాధపడటం ఏంటని ప్రశ్నించారు.మరోసారి అవహేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదని ఎం ఎల్ హెచ్ పీ లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బద్వేలు తాలూకా జాయింట్ సెక్రటరీ సుధా ధీరావతి ఏఎన్ఎంలు నాగలక్ష్మీ, వసుంధర, లక్ష్మీ నారాయణమ్మ, సుబ్బనరసమ్మ, శివకుమారి పాల్గొన్నారు.

రమేష్ కుమార్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించిన జగన్

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డినీ వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు ఆర్.రమేష్కుమార్రెడ్డితో పలు రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పార్లమెంట్ పరిశీలకుల సమావేశంలో రమేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. పార్లమెంట్ పరిధిలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు నాయకులకు భరోసానిస్తూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని మాజీ ముఖ్యమంత్రి పరిశీలకులను కోరారు. అధికార పార్టీ నాయకులతో కొన్నిచోట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తలకు ప్రజలకు నాయకులకు వైఎస్ఆర్సిపి అన్నివేళలా అండగా ఉంటుందని తెలియజేస్తూ పార్టీని బలోపేతం చేయాలని స్థానిక సంస్థల్లో వైయస్సార్సీపీకి భారీ మెజార్టీ వచ్చే విధంగా చూడాలని జగన్మోహన్ రెడ్డి కోరారు. సమావేశం అనంతరం రమేష్ కుమార్ రెడ్డితో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా పలు అంశాలపై చర్చించారు. ఈ చర్చ పట్ల రమేష్ కుమార్ రెడ్డి అనుచరులు, అభిమానులలో హర్షంవ్యక్తం చేశారు.

స్టెమ్ స్టార్స్ స్కాలర్షిప్కు ఎంపికైన మిట్స్ విద్యార్థిని

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ మొదటి సంవత్సరం చదువుతున్న నందినికి ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ప్రతిష్టాత్మకమైన స్టెమ్ స్టార్స్ వారు స్కాలర్షిప్ను అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ప్రతిష్టాత్మకమైన స్టెమ్ స్టార్స్ స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థుల్లో మన పి.నందిని ఒకరుగా ఎంపికైనందుకు గర్వంగా ఉంది అని స్టూడెంట్స్ వెల్ఫేర్ సెల్ ఇంచార్జి డాక్టర్ సమీనా తెలియజేశారు. పి.నందిని కష్టపడి సాధించిన అర్హత, అకాడమిక్ ప్రతిభ మరియు వ్యక్తిగత లక్ష్యాల ద్వారా 67,500/- రూపాయలు స్కాలర్షిప్కి ఎంపిక కావడం జరిగింది . ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అందించే ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు గ్రామీణ మరియు సామాజికంగా వెనుకబడిన విద్యార్థులకు ఆశాజ్యోతి వలె నిలుస్తున్నాయి అని అన్నారు. స్కాలర్షిప్ సాధించిన విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్, కరెస్పాండంట్ విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల తదితరులు అభినందనలు తెలియజేశారు.

ప్రధాని అమరావతి పర్యటన నిరాశ పరిచింది: తులసీ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మే 2వ తేదిన ప్రధాని అమరావతి పర్యటన రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసీ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో 2015 అక్టోబర్ 22న మొదటి సారి శంఖుస్థాపనకు వచ్చినప్పుడు కనీసం పార్లమెంట్ మట్టి, యమునా నది నీటిని తెచ్చారని, ఈ సారి అది కూడ లేదు అన్నారు. వట్టి చేతులతో వచ్చారు అని, విభజన చట్టంలో సెక్షన్ 94ప్రకారం ఆంధ్రప్రదేష్ రాజధానిలో సచివాలయం, రాజ్ భవన్, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం, మౌళిక సదుపాయాలు కేంద్రమే కల్పించాలని, కానీ పైసా విదల్చలేదని అన్నారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హెూదా గురించి ప్రస్తావించలేదని, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ప్రకటించలేదని అన్నారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ప్రస్తావన ఊసే లేదని, దుగరాజ పట్నం ఓడరేవు, కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ప్రస్తావనే లేదని వాపోయారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీయుతులు పూల నజీర్, జీలాని బాషా, ఖాజాపీర్, అన్వర్, మహబూబ్ బాషా, భాస్కర్, మహమ్మద్, శంశీర్, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, అశ్వింత్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ స్థలాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మాసాపేటలో దేవాలయ స్థలాన్ని ఆక్రమణ దారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ త్యాగరాజు డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాసాపేట ఆలయ స్థలం 0.53 సెంట్లు ఉండగా, ఇప్పుడు 0.15 సెంట్లు కూడా లేదన్నారు. వెనుకవైపు ఆక్రమణకు గురైన స్థలంలో కూడా ఆలయం నిర్మిస్తే విశాలంగా తయారవుతుందన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోనే ఆలయ నిర్మాణానికి కడప నగరపాలక సంస్థ సాదారణ నిధుల నుంచి రూ.43 లక్షలు - మంజూరు చేయడం జరిగిందని, అవి సరిపోకపోతే అదనంగా నిధులు మంజూరు చేసేందుకు కూడా మేయర్ సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే గ్రామ ప్రజలు, పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులందరి సమక్షంలో ఆలయ శంకుస్థాపన జరిపించాల్సిన అధికారులు, కాంట్రాక్టర్.. ఏకపక్షంగా వ్యవహరించి.. అధికార ముందనే అహంకారంతో నిధులు మంజూరు చేసిన ప్రథమ పౌరుడు మేయరు, స్థానిక కార్పొరేటర్ను ఆహ్వానించకుండా ఎమ్మెల్యే మాధవితో టెంకాయ కొట్టించడం దారుణమన్నారు. ఈ ఆలయ నిర్మాణానికి కూటమి ప్రభుత్వంగానీ, ఎమ్మెల్యే మాధవిగానీ ఒక్క రూపాయి కూడా నిధులు" ఇవ్వలేదన్నారు. ప్రోటోకాల్ పాటించనందునే మేయర్ అధికారులు, కాంట్రాక్టర్పై ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. ఆలయాల ఆస్తులను కాపాడాల్సిన టీడీపీ, బీజేపీ నాయకులు ఆక్రమణదారులతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. 30 ఏళ్ల చరిత్రలో తెలుగుదేశం పార్టీ ఈ గుడికి ఒక్క ఇటుక వేయలేదన్నారు. ఆలయ నిర్మాణం ఆపే ఉద్దేశ్యం మేయర్కుగానీ, తమకుగానీ లేదని...అధికారముందని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అన్ని గుడులు ఒకేచోట ఇరుకు ఇరుకుగా చిన్న ఆలయంగా నిర్మించడాన్ని తాము వ్యతిరేఖిస్తున్నామన్నారు. వైఎస్సార్సీపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేసి ఉంటే మాసాపేట రోడ్డు ఇంత విశాలంగా తయారయ్యేది. కాదన్నారు. ఆలయ ఆక్రమణలు తొలగిస్తే ఓట్లు పోతాయని తెలిసినా భావితరాల కోసం చేయకతప్ప లేదన్నారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ ఎస్సీ విభాగం నగర అధ్యక్షుడు కంచుపాటి బాబు, సీతారామ దేవస్థాన ఆలయ సెక్రటరీ గున్నా వరహాలు, ఉపాధ్యక్షులు దండు పెంచల నరసింహులు పాల్గొన్నారు.

సిపియస్ ఉద్యోగులకు డిఏ బకాయిలు చెల్లించాలి

- యస్‌టియు డిమాండ్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: సిపియస్ ఉద్యోగులకు కరువు భత్యం బకాయిలు చెల్లించకుండా ఆదాయపన్ను మినహాయించడం దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగడం సిపియస్ ఉద్యోగుల దౌర్భ్యగ్యం అని యస్‌టియు సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం అన్నారు. ఆదాయపన్ను చెల్లించిన 60నెలల కరువు భత్యం బకాయిలు, 2023సంవత్సరంలో గ్రీన్ చానల్ ఉన్న 34నెలల బకాయిలు చెల్లించపు ఊసే లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి నాలుగు లక్షల సిపియస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరువు భత్య బకాయిలు చెల్లించాలని అదేవిధంగా అమోదయోగ్యం కానీ సిపి యస్, జిపియస్, యుపి యస్ పింఛను పథకాలు రద్దు చేసి పాత పింఛను పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తెలుగు భాష ఔన్నత్యాన్ని నలు దిశలా చాటాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు గురువారం నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డీ.కె చదువుల బాబు విధ్యార్ధులతో మాట్లాడుతూ మాతృ భాష మన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలుగు భాషను ప్రతి ఒక్కరూ ఆదరించాలని, ప్రతి చోట తెలుగు వెన్నెలై వెలగాలని, సిరినవ్వులై కురవాలని మనోహరంగా వికసించాలని అన్నారు. తెలుగు తియ్యనైన భాష అని తెలుగు భాష ఔన్నత్యాన్ని నలు దిశలా చాటుదాం అని ప్రతి ఒక్కరి కర్తవ్యం అని అన్నారు. అనంతరం విధ్యార్ధులకు జిరాఫీ చెస్ కోచ్‌లు నాగార్జున, అరవింద్‌లు జిరాఫీ చెస్, కబడ్డీ, ఖోఖో ఆటలు ఆడించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, సిబ్బంది రెహ్మాన్ ఖాన్, శారద, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, విధ్యార్ధులు పాల్గొన్నారు.

విద్యావేత్తలుగా ఎదగాలి

- గౌతమి ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ నాగూర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: దూదేకుల విద్యార్థులు విద్య, వైద్య, వైజ్ఞానిక రంగాల్లో రాణించాలని ప్రొద్దుటూరుకు చెందిన గౌతమి ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ సి. నాగూర్, రిటైర్డు ఫారెస్ట్ కన్సర్వేటర్ పి. బాషా ఉద్బోధించారు. గురువారం కడప నగరంలోని ఎర్రముక్కపల్లిలోని దూదే కుల భవన్లో దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు వి.ఖాదరయ్య, ప్రధాన కార్యదర్శి రిటైర్డు ప్రిన్సిపాల్ పి. మస్తాన్, నజీర్, అజ్మతుల్లా అధ్య క్షతన నిర్వహించిన అబ్దుల్కలామ్ మెరిట్ పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సి. నాగూర్, బాషా హాజరయ్యా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాకు చెం దిన ఇంటర్, టెన్త్ ఫలితాల్లో రాణించిన 58 మంది విద్యార్థులు మరి ంత బాధ్యతగా చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదవాల్సిన అవ సరం ఎంతైనా ఉందన్నారు. దూదేకులు సామాజికంగా, ఆర్థికంగా వెను కబడి ఉన్న సంగతిని గమనంలో ఉంచుకుని చదవుల ద్వారా రాణిం చాల్సిన అవసరం ఉందని చెప్పారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు విద్య పట్ల ఆసక్తిని కలిగించే ప్రయత్నం చేయాల్సిన అవసరం లకు విద్య పట్ల ఆసక్తిని కలిగించే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బౌతిక ప్రపంచంలో జ్ఞానం ద్వారా ఏదైనా సాధించగలమనే సంగతిని గ్రహించాలన్నారు. ప్రొద్దుటూరు పట్ట ణంలోని గౌతమి ఇంజినీరింగ్ కళాశాలలో దూదేకుల పిల్లలకు ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ విద్యను ఉచితంగా అందించే ప్రయత్నం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆయిల్ మిల్ ఓబులేసు. సంఘం నాయకులు మహబూబ్ బా షా, ఆర్.బాబు, ఫారెస్ట్ రిటైర్డు ఆఫీసర్ హుసేన్, పగడాల దస్తగిరి, పగడాల పెద్దన్న, పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరయ్యారు.

చురుగ్గా మహానాడు పనులు

- వసతి సౌకర్యాలపై గౌడ చైర్మన్ పరిశీలన
- టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: జిల్లాలో మొదటిసారి నిర్వహిస్తున్న మహానాడు కు చురుగ్గా పనులు కొనసాగుతూ ఉన్నాయని, వసతి సౌకర్యాల పరిశీలనకు గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, కడపకు వచ్చారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం ద్వారకా నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27, 28, 29న మహానాడు కడపలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని చెప్పారు. 4,5 రోజులుగా వసతి, సౌకర్యాల కోసం స్థల సేకరణ పూర్తయిందని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అతిథులకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న లాడ్జీలు, స్కూళ్లు, కళాశాలలు, కళ్యాణ మండపాలు తీసుకున్నామని చెప్పారు. ఎక్కడ సౌకర్యం కల్పించిన గంటలో కడపకు వచ్చేలా చూస్తున్నామని తెలిపారు. దాదాపు 40 నుంచి 50 వేల మంది ప్రతినిధులు రెండు రోజుల సమావేశానికి హాజరవుతారని పేర్కొన్నారు. చివరి రోజు బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. 12 జిల్లాలతో పాటు, తెలంగాణ నుంచి వచ్చే అతిధుల కోసం ఘనంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తమ వద్ద వసతి సౌకర్యం ఉంది అని ఎవరైనా భావిస్తే 9063596644 నంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. మహానాడు సందర్భంగా కడప అర్బన్ ప్రాంతాన్ని పసుపుమయం చేస్తామని పేర్కొన్నారు. మహానాడు కోసం లేఅవుట్ పూర్తయిన వెంటనే పనులు మొదలుపెడతామని తెలిపారు. కడప మహానాడుకు అనువైన ప్రాంతమని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పార్కింగ్ సౌకర్యాన్ని గుర్తిస్తున్నామన్నారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి మాట్లాడుతూ మొదటిసారి జిల్లాలో మహానాడు పండుగ నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈనెల 14న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మరోమారు మహానాడు ఏర్పాట్ల పై మాట్లాడతారని తెలిపారు.

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా

- త్రాగునీటి సమస్య పరిష్కరించిన
- వాణిజ్య మండలి అధ్యక్షులు వెంకటరాజు

విశాలాంధ్ర-సుండుపల్లి: వీరబల్లె ప్రజలం దరికీ నిత్యం అందుబాటులో ఉంటానని మం డలంలోని తాటి గుంటపల్లె పంచాయతీ సీతం పేటకు చెందిన వైఎస్ఆర్సిపి వాణిజ్య మండలి అధ్యక్షులు వెంకటరాజు అన్నారు. గురువారం సీతంపేటలో త్రాగునీటి సమస్య అధికంగా ఉంటే వెంటనే బోరును మరమ్మతులు చేపట్టి వెంటనే గ్రామస్తులకు త్రాగునీరు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ సీతంపేటలో గత సంవత్సరం నుండి కూడా ప్రజలకు సరిగా తాగునీరు లేక ఇబ్బందులకు ఎదుర్కొనే వారని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు తక్షణమే స్పందించి తాగనీరు బోరు మరమ్మత్తులు చేసి పైపులైన్ ద్వారా ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో వీధిలైట్లు లేని చోట్ల వీధిలైట్లు వేయడం గ్రామంలో అర్హులైన వారికి పెన్షన్లు ఇప్పించడం వంటి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో ఏ సమస్యలు వచ్చినా వెంటనే సమస్య పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల స్థావరాలపై ధ్వంసం చేసిన భారత సైన్యానికి జేజేలు

విశాలాంధ్ర-నందలూరు: పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేసిన భారత సైన్యానికి జేజేలు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అన్నమయ్య జిల్లా సమితి సమావేశం గురువారం జిల్లా కార్యవర్గ సభ్యులు మండెం సుధీర్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ను చేపట్టి ఉగ్రవాదానికి భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేయడాన్ని ఆనందించే విషయమని, పాకిస్థాన్ భూభాగం నుంచి ఉగ్ర కార్యకలాపాలకు తావు లేకుండా ఉండేందుకు అక్కడి ఉగ్రవాద మౌలిక వసతులపై ఉక్కుపాదం మోపేలాఈ దాడి ఉగ్రవాదులకు ఒక సమాధానమని వారు అన్నారు. అదే సమయంలో ప్రాదేశిక శాంతి, దేశ సమగ్రతను, సమైకృతను కాపాడుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచన చేశారు. అమాయకుల రక్తపాతం, కవ్వింపు చర్యలతో ఉగ్రవాదం మూలాలపై దాడి చేయడం ఉగ్రవాద శిబిరాలను, పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) లోని ఉగ్రవాద మౌలిక వసతులను ధ్వంసం చేయడం పాకిస్తాన్ దేశంలో ఉగ్రవాద నెట్వర్క్ లేకుండా చేయాలని ఆయన అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనుల పైన హత్యాకాండ చేస్తున్నారని ఈశ్వరయ్య విమర్శించారు. గిరిజన ప్రాంతంలో 400మందిని హత్య చేయించి, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాక్షసానందం పొందుతున్నారని ఆరోపించారు. వెంటనే ఆపరేషన్ కగార్ను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలకు పిలవాలని సూచించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రకృతి సహజ సంపదలను, ఖనిజ నిక్షేపాలను అంబానీ, అదానీ లాంటి వారికి దోచిపెట్టి ప్రయోజనం కల్పించేందుకే పని చేస్తుందన్నారు. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, ధరలు తగ్గించడం లో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మికులు కార్మిక చట్టాలను రూపుమాపి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరిస్తున్నారని, మరోవైపు ప్రభుత్వ సంస్థలన్నిటిని ప్రైవేటు వ్యక్తులకు ధారతత్వం చేస్తూ ప్రభుత్వ ఆధీనంలో పరిశ్రమలు ఏమీ లేకుండా చేస్తున్నారని వీటన్నిటి పైన ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్.వెంకట శివ, అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, కార్యవర్గ సభ్యులు సిద్దిగల శ్రీనివాసులు, సుధీర్, మురళి, చిన్నయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల రంగారెడ్డి, బాలకృష్ణారెడ్డి, సిపిఐ నాయకులు కృష్ణ చైతన్య, రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పండుగల మణి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సరోజనమ్మ, సిపిఐ నాయకులు మురళి, హరి, సెల్వకుమార్, బాలకృష్ణారెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మార్కెట్ యార్డును పట్టించుకోరా ?

- ప్రయివేటుగా వ్యాపారాలు, సౌకర్యాలు లేక రైతులకు ఇబ్బందులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ప్రభుత్వ సంస్థల ను నిర్వీర్యం చేసి ప్రయివేట్ వ్యక్తులకు లాభాలు చేకూర్చడం పాలకులకు అలవాటు అయిపోయింది. నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు మండలం కె బుడుగుంటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సమతానగర్ వద్ద 1982లో 14ఎకరాల 58సెంట్లలో ప్రభుత్వ మామిడి కాయల యార్డును ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని మొత్తం 5మండలాలలో సుమారు లక్షలాది ఎకరాలలో మామిడి, అరటి, బొప్పాయి, సపోటా, జామా, నిమ్మ, వరి, నూగు, వేరుశెనగ, టెంకాయ, ఉలవలు, కర్బూజ, దోస తదితర పంటలు సాగు అవుతున్నాయి. మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రెండు గోడౌన్లు, ఒక అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంతో మార్కెట్ యార్డును నిర్మించారు. రెండు ప్రధాన ద్వారాల వద్ద గేట్లు ఏర్పాటు చేశారు. యార్డు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారు. అధికారంలోకి ఏ ప్రభుత్వం వచ్చినా పట్టించుకోలేదు. సుమారు 43 సంవత్సరాలుగా యార్డు నిరుపయోగంగా పడి ఉంది. ఏ రాజకీయ నాయుడు పట్టించుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి స్పందించి మామిడి కాయల యార్డును వినియోగంలోకి తీసుకువస్తారని రైతులు అందరూ ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. ఎంతో విలువైన ప్రభుత్వ మార్కెట్ యార్డును కాదని ప్రయివేట్ యార్డులోనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండి పడుతుంది. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు మండలాల రైతులు వారి వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, విక్రయాల కోసం యార్డును ఏర్పాటు చేశారు. అప్పట్లో రైల్వేగేట్ ఉండడంతో మామిడి కాయల లారీలు, ట్రాక్టర్ లు పోవడానికి, రావడానికి అసౌకర్యంగా ఉందనే ఉద్దేశంతో ప్రభుత్వ మార్కెట్ యార్డును పట్టించుకోక నిరుపయోగంగా మారిపోయింది. ప్రస్తుతం పెద్దలారీలు పోవడానికి ఒక చోట, ట్రాక్టర్లు, జీబులు, ఆటోలు పోవడానికి రావడానికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రెండు రైల్వే అండర్ బ్రిడ్జిల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే బ్రిడ్జి పనులు పూర్తి అవుతాయని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ మార్కెట్ యార్డు కేవలం పాలకవర్గం నియామకానికి మాత్రమే పరిమితమౌతుంది. నాయకులు తమ వారికి పదవులను కట్టబెట్టడం వారితో ఆర్భాటంగా ప్రమాణ స్వీకారాలు చేయించడం మినహ ఇక్కడ మార్కెట్ యార్డు అభివృద్ధికి ఏమీ చేయడం లేదు. వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా సెస్సుల రూపంలో ప్రతి ఏటా యార్డుకు లక్షల్లో ఆదాయం సమకూరుతుంది. దాంతో రైతులు పండించే పంట పొలాల వద్దకు రహదారి సదుపాయాలు, పశువైద్య శిబిరాలు వంటి పనులు చేపడుతారు. నిధులు ఎంత వరకు వస్తున్నాయో, అవి ఏ రూపంలో ఖర్చు అవుతున్నాయో ఎవరికీ అంతు పట్టడం లేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మార్కెట్ యార్డును వినియోగంలోకి తీసుకువస్తే 5మండలాలకు చెందిన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వ్యవసాయ రైతులు పేర్కొంటున్నారు.

ఎస్ఎస్ఆర్ఎన్పి లాంగ్ టైపింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మొని

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శ్రీ సాయి రాజేశ్వరి నర్సింగ్ కళాశాల నందు గురువారం నాడు నర్సింగ్ రెండవ బ్యాచ్ విధ్యార్ధిని, విధ్యార్ధులకు లాంప్ లైటింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మొని నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ డా.రామానుజమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, ఎస్సారైటీ ప్రిన్సిపాల్ డా.పాండురంగన్ రవి హాజరయ్యారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిలో దీపము వెలిగించే వేడుక గణనీయమైన సాంస్కృతిక మరియు ప్రతీకాత్మత ప్రాముఖ్యతను కలిగి ఉందని, నర్సింగ్లో ఇది విద్యార్ధులు వృత్తిలోకి అధికారికంగా ప్రవేశించడాన్ని సూచిస్తుందని, దీపము యొక్క జ్వాతా తరుచుగా జ్ఞానము మరియు స్వచ్ఛతకు చిహ్నంగా కనిపిస్తుందని దీపము వెలిగించడము ద&ఆవరా చెడు పై మంచి, చీకటిపై వెలుగు, అజ్ఞానముపై జ్ఞానము సాధించిన విజయాన్ని సూచిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, విధ్యార్ధిని, విధ్యార్ధులు పాల్గొన్నారు. ఈ సంధబ్భంగా చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి విధ్యార్ధులకు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు వేములలో మహిళా జాబ్ మేళా

విశాలాంధ్ర-వేముల: వేముల మండలం వెలుగు డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ పులివెందుల నందు నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పనకు జాబ్ మేళాను మే 9 వ తేదీ శుక్రవారం నిర్వహిస్తున్నట్టు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ నందు ట్రైనీ టైలర్ గా ఉద్యోగం చేయుటకు మహిళ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తున్నారని 5 వ తరగతి పాస్ ఆ పైన చదువులు ఉన్నటువంటి వారు వయసు 18 నుంచి 38 సంవత్సరాల వయసు లోపు ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉద్యోగ కల్పనలో భాగంగా నెలకు జీతం 9180 రూపాయలు నెలవారి హాజరు బోనస్ 1000 రూపాయలు చట్టపరంగా అమలయ్యే పిఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ సౌకర్యం ఉంటుందని వివరించారు. ట్రైనిటైలర్ గా ఉద్యోగం పొందిన అభ్యర్ధులకి ఉచితంగా బస్సు సౌకర్యము వైద్య సౌకర్యాలు మరియు డాక్టర్ కౌన్సిలింగ్ చిన్న పిల్లల తల్లులకు క్రెస్ట్ సౌకర్యాలు ఉంటాయని జనరల్ షిఫ్ట్ ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు పని గంటలు ఉంటాయని తెలిపారు ఇంటర్వ్యూ మే 9 వ తారీకు 2025 శుక్రవారం రోజున వేముల వెలుగు కార్యాలయంలో ఉంటుందని వివరించారు ఈ అవకాశాన్ని వేముల మండల వ్యాప్తంగా ఉన్న డ్వాక్రా మహిళ సంఘ సభ్యులు మరియు మహిళా అభ్యర్థులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

కడప రిమ్స్ సర్వతోముఖాభివృద్ధికి కృషి

- నూతన ప్రిన్సిపాల్గా డాక్టర్ టి.జమున బాధ్యతలు
- స్వాగతం పలికిన అధికారులు, సిబ్బంది

విశాలాంధ్ర-కడప: కడపలోని ప్రభుత్వ సర్వజన వైద్య కళాశాల రిమ్స్ సర్వతో ముఖాభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తామని అడిషనల్ డిఎంఈ హోదాలో నూతన ప్రిన్సిపల్గా బాధ్యతలను స్వీకరించిన డాక్టర్ టి.జమున తెలియజేశారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న డాక్టర్ టి .జమున కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ గా బదిలీ అయ్యారు. ఇక్కడ ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న డాక్టర్ ఏ. సురేఖ నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ గా బదిలీ అయ్యారు. బాధ్యతలను స్వీక రించిన డాక్టర్ జమునకు కడప రిమ్స్ ము నుపటి ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ ప్రస్తుత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జివి. రమాదేవి. అడ్మినిస్ట్రేటర్. డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి, కాంట్రాక్టర్ బాల నారాయణరెడ్డి, అన్ని విభాగాల అధిప తులు, వైద్యులు, వైద్య సిబ్బంది స్వాగతం పలికారు. పూల బొకేలు. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.జమున మాట్లాడుతూ ప్రజలకు అందించే వైద్య సేవలను ,వైద్య విద్యార్థుల వైద్య విద్యను తమ వంతుగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు.

రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర- చౌడేపల్లి: మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని దుర్గ సముద్రం రైతు సేవా కేంద్రలో మండల వ్యవసాయ అధికారి ఏవో జ్యోతమ్మ,మాస్టర్ ట్రైనర్ నవీన్ తెలిపారు. గురువారం రైతు సేవా కేంద్రంలో స్కిల్ ఆఫ్ చిత్తూరు- డిజిటల్ ట్రెనింగ్‌పై రైతులకు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు స్మార్ట్ ఫోన్ ఎలా ఉపయోగించాలో తెలుసుకోవాలన్నారు. స్మార్ట్ ఫోన్ల వలన కలిగే లాభాలు, వాటి నష్టాలను తెలియజేశారు. ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్లను వ్యవసాయ, అగ్రిసెంట్రల్, ప్లాంటిక్స్,ఎన్పీఎస్ఎస్,మార్కెటింగ్ యాప్ ,యుట్యూబ్ వంటి వ్యవసాయ యాప్ల వినియోగం ద్వారా వ్యవసాయం చేయు విధానాలపై అవగాహన కల్పించారు. అలాగే వ్యవ సాయ పథకాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల గురించి రైతులకు తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో 30 మంది రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో ఉన్నవారు 10 మంది రైతులకు శిక్షణ ఇచ్చిన ట్లయితే వారికి టాప్ త్రీ లోని ముగ్గురికి శిక్షక రైతులకు బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతిగా రూ.20 వేలు, రెండో బహుమతిగా రూ.12 వేలు, మూడవ బహుమతిగా రూ.8 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమ తులను కలెక్టర్ చేతుల మీదుగా అందించి, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారిగా మండల వ్యవసాయశాఖ అధికారి జ్యోతమ్మ పాల్గొన్నారు, రైతులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని ఏ కొత్తకోట పంచాయతీ, అగ్రహారం గ్రామంలో లోకేష్, వయసు 26 సంవత్సరాలు, తండ్రి లేట్ . కమలాకర్, అనే వ్యక్తి శక్తికి మించిన అప్పులు చేసి వాటిని తీర్చలేక, మనోవేదనతో క్షణకావేశంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మరణించాడు, లోకేష్ తల్లి హేమావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చౌడేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం.

వర్షం పడితే చిత్తడే

గొల్లమడుగు హరిజనవాడ వాసుల కష్టాలు

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని గొల్లమడుగు పంచాయతీ హరిజనవాడ వీధిలో వర్షం పడితే పరిస్థితి తీవ్రంగా మారుతోంది. నిన్న కురిసిన వర్షానికి వీధి చిన్న మడుగును తలపించినట్లు మారింది. చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలు సాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామస్థులు గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వంలోనూ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం కనబడలేదని వాపోతున్నారు. వీధిలో నిలిచిపోయే వర్షపు నీరు దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను గ్రామవాసులు కోరుతున్నారు.

ఆదమరిస్తే అంతే సంగతులు

హైవే రోడ్ ప్రక్కనే ట్రాన్స్ఫార్మర్

పట్టించుకోనీ కాంట్రాక్టర్, ట్రాన్స్కోధికారులు..

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: రాయచోటి లక్కిరెడ్డిపల్లె మార్గమధ్యమంలోని లక్కిరెడ్డిపల్లి కు కూత వేటు దూరంలో పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఆనుకుని హైవే కాంట్రాక్టర్ రోడ్డు పనుల్లో భాగంగా మట్టిని తొలి చదును చేశారు. ట్రాన్స్ఫార్మర్ రోడ్డు కి ఆనుకుని ఉండడంతో అటువైపు వెళ్లే ప్రయాణికులు జర జాగ్రత్త పాటించకపోతే ఆదమరిస్తే మాత్రం అంతే సంగతులు. రాత్రి సమయాల్లో పొరపాటున గ్రహపాటున్న ట్రాన్స్ఫార్మర్ ఢీకుంటే మాత్రం జరగాల్సిన నష్టం జరిగిపోయి ప్రయాణికులు ప్రాణాలు గాలిలో కలవక తప్పదు. నాలుగు రోజులుగా రోడ్డుకు ఆనుకుని ట్రాన్స్ఫార్మర్ కనిపిస్తున్న అటు హైవే కాంట్రాక్టర్ గాని ట్రాన్స్కో అధికారులు కానీ ఏ మాత్రం పట్టించుకోకపోవడం వారి అలసత్వానికి నిదర్శనంగా మారింది. జరగాల్సిన నష్టం జరగకముందే ట్రాన్స్కో అధికారులు మేల్కొని ట్రాన్స్ఫార్మర్ను మరొక ప్రదేశంలో మార్చాలని వాహనదారులు,ప్రజలు పేర్కొంటున్నారు.

విచారణ చేపట్టిన ప్రత్యేక కమిటీ

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రత్యేక కమిటీ విచారణ చేపట్టింది. ఇటీవల ఆసుపత్రిలో సరైన వైద్యం అందక శ్రీ దుర్గా అనే మహిళ మృతిచెందని ఆరోపిస్తూ ఆమె కుటుంబ సభ్యులు నుంచి అందిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దీనిపై తిరుపతి రుయాస్పత్రికి చెందిన వైద్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ గురువారం చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా మృతి పై విచారించడంతోపాటు, చిత్తూరు ఆసుపత్రిలో జిల్లా వైద్య శాఖ అపోలో శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. తదుపరి మరణించిన దుర్గ కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. దీనిపై సమగ్రంగా నివేదిక తయారుచేసి జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని విచారణ కమిటీ బృందం తెలిపింది.

ఎమ్మెల్సీ పరామర్శ

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణం లోని అరుంధతి వాడ 6 వ వార్డుకు చెందిన పొలిపాటి విజయ్ కుమార్ (శ్రీ లైటింగ్స్) గత నెలలో స్వర్గస్తులయ్యారు. ఈ విషయమై వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కలిసి పరామర్శించారు. అండగా ఉంటాం అధైర్య పడవద్దు అని కుటుంబ సభ్యులకు తెలిపారు.

బ్రహ్మయ్యను పరామర్శించిన జోగి రెడ్డి

విశాలాంధ్ర-వేముల: తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చిట్టిబోయిన బ్రహ్మయ్యను టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి సోదరుడు తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి గురువారం పరామర్శించారు. టిడిపి మండల శాఖ అధ్యక్షుడు బ్రహ్మయ్య గత కొన్ని రోజుల క్రితం కాలికి గాయంతో వేలూరు హాస్పిటల్ నందు చికిత్స చేయించుకొని తన స్వగ్రామమైన చాగలేరు లో విశ్రాంతి తీసుకుంటుండగా జోగి రెడ్డి గురువారం చాగలేరుకు వచ్చి బ్రహ్మయను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి నీ అడిగి తెలుసుకున్నారు.బ్రహ్మయ్య త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ బొగ్గుల భాస్కర్ రెడ్డి, స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.

రెమెడియల్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- తడ : మండలంలోని పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు పాఠశాలల్లో నిర్వహించే రెమీడియల్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని తడ మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ రావు తెలియజేశారు. గురువారం తడ మండలంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న రెమెడియల్ క్లాసులను ఆయన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .ఈనెల 19వ తారీఖు నుండి సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమవుతాయని, పదో తరగతి తప్పిన విద్యార్థులకు చక్కని అవకాశము మరొక ప్రయత్నం ద్వారా పదవ తరగతి మరలా రాసి ఉత్తీర్ణులయి ఈ సంవత్సరమే ఇంటర్మీడియట్ చేరేందుకు అవకాశం కలుగుతుందని ,ఈ అవకాశం కోల్పోకుండా సంవత్సరం వృధా కాకుండా పదో తరగతి తప్పిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకు సంబంధించి ఎస్సిఇఆర్టి వారు ఒక టైం టేబుల్ ఇవ్వడం జరిగింది దాని ప్రకారంగా మండలంలో అన్ని హైస్కూల్లల్లో, ఈ రెమిడీలు క్లాసులు జరుగుతున్నాయని తెలిపారు.

రైతులకు డిజిటల్ ట్రైనింగ్ కార్యక్రమం

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని నంగమంగళం, బొమ్మ సముద్రం రైతుసేవ కేంద్రాల్లో గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 'స్కిల్ అప్ చిత్తూరు డిజిటల్ ట్రైనింగ్' కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 30 మంది రైతులకు స్మార్ట్ ఫోన్లు అందించడంతో పాటు ఆధునిక డిజిటల్ వ్యవసాయ శిక్షణను అందించారు. ఈ శిక్షణ ద్వారా రైతులకు వ్యవసాయ యాప్స్, డిజిటల్ పేమెంట్స్, వాతావరణ సమాచారం, మార్కెట్ ధరలు, యూట్యూబ్ ఛానల్స్ నిర్వహణ వంటి కీలక అంశాల్లో అవగాహన కల్పించారు. ఒక్కో రైతు తమ పరిధిలోని మరో పది మంది రైతులకు ఈ సమాచారాన్ని పంచడం ద్వారా గ్రామ స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం విస్తరించేలా లక్ష్యమయ్యారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ గుడిపాల వ్యవసాయ అధికారి మాధవి, మానిటరింగ్ ఆఫీసర్ సుధాకర్ యాదవ్, మాస్టర్ ట్రైనర్ నదీమ్, ,సెరికల్చర్ అసిస్టెంట్ ప్రమీల మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగ సంక్షేమానికి పునరంకితం అవుతాము: ఎమ్మెల్యే ఆది

విశాలాంధ్ర-జమ్మలమడుగు: ప్రభుత్వ విద్యా రంగ ఉన్నతికి, సంక్షేమానికై కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పునరంకితం అవుతామని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఎస్టియు ఏపీ జమ్మలమ డుగు రీజియన్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణంలో పి.ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు మండలాలలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరచినా ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులను మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు పట్ల ఇష్టం పెంచుకుంటే కష్టం తెలియకుండా ఉన్నత స్థాయి చేరవచ్చని తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికి తాము, భూపేష్ అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్.సి.ఈ.ఆర్.టి రాష్ట్ర డైరెక్టర్ వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయబోతున్నట్లు అలాగే ఈ వేసవిలో పదోన్నతులు, బదిలీలు నిర్వహించి జూన్ 12 వ తేదీ నాటికి వచ్చే విద్యా సంవత్సరానికి నిర్దేశించిన అకడమిక్ కేలండర్ ను పూర్తి స్థాయిలో అమలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి, ఎస్టియు నాయకులు గురుకుమార్, ఇలియాస్ బాషా, సంగమేశ్వర రెడ్డి, ప్రతాప్ రెడ్డి కుండా భాస్కర్, శివరామిరెడ్డి, ఉపేంద్ర శివరాం, వెంకటేశ్వర్లు, ప్రసాద్ బాబు,,రాజశేఖర్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లికార్జున,మండల విద్యా శాఖ అధికారులు రమణారెడ్డి, చంద్రశేఖరరావు, చౌడయ్య, చిట్టిబాబు పాల్గొన్నారు.

సిహెచ్ఓల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటి: ఏప్రిల్ 28 నుండి నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వెంటనే వారి సంఘాల ప్రతినిధులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడురీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్హెచ్ఎంలోని క్యాడర్లకు ఎంటిఎస్ అమలు చెయ్యకుండా వివక్ష చూపుతున్నది. 2022వరకు రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోని కాంట్రాక్ట్ ఉద్యోగులతో సమానంగా ఎన్హెచ్ఎంలోని అన్ని క్యాడర్లకు ఎంటిఎస్ అమలు చేసేది. గత 15 ఏళ్ళుగా అమలైన ఈ విధానానికి గత ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. ఎన్హెచ్ఎం ఉద్యోగులకు ఎంటఎస్ అమలు, హెచ్ఆర్ పాలసీ అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు తోపు కృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ప్రధానోపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర-మదనపల్లె: బి.కొత్తకోట మండలంలోని గుడిపల్లి పంచాయతీ గుడిపల్లిలో ఎంపీపీ స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచే స్తున్న కె ముని పద్మనాభం అనారోగ్యంతో గురువారం మదనపల్లి స్వగృహంలో మృతి చెందారు ఈయన మృతి పట్ల ఆయన పనిచేస్తున్న గుడిపల్లి స్థానికులు మరియు ఎంఈఓ లు భీమేశ్వర చారి రెడ్డి శేఖర్ ఉపాధ్యాయులు ఆయన ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్

- డిఎస్పి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జమ్మలమడుగు, ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ చేసిన మోటార్ సైకిల్‌లను దొంగలిస్తున్న ముత్యాలపాటి దాదావల్లి భాష,(37) అను దొంగను అరెస్టు చేసినట్లు జమ్మలమడుగు డిఎస్పి కే.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణానికి చెందిన దాదావలి భాష గత కొంతకాలంగా జమ్మలమడుగు,పొద్దుటూరు రైల్వే స్టేషన్లలో పార్కింగ్ చేసిన మోటార్ సైకిల్ లను దొంగలిస్తూ ఉండేవాడని తెలిపారు. ఏప్రిల్ 26వ తేదీన బొందల సుధీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. సీసీ ఫుటేజ్ మరియు సిబ్బంది నిఘా మేరకు ముద్దాయిని అరెస్టు చేసి 16 మోటార్ సైకిల్ లను రికవరీ చేశామన్నారు. ముద్దాయి దాదావల్లి భాష క్రికెట్ బెట్టింగ్, జల్సాలకు అలవాటు పడి సులభవంగా డబ్బు సంపాదించుటకు నేరాలకు పాల్పడే వాడిని తెలిపారు. అరెస్టు చేసిన ముద్దాయిని కోర్టుకు హాజరు పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు అర్బన్ ఎస్. లింగప్ప, ఎస్సై బి.రామకృష్ణ, పోలీసులు పాల్గొన్నారు.

ఉద్యోగ హక్కులను ఉల్లంఘించడం విడ్డూరం

- కమిటీలతో కాలయాపన చేయడం తగదు
- గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రశ్న

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఉద్యోగ హక్కు లను హరించే నిర్ణయాలు తీసుకోవడం మళ్ళీ సవరణకై కమిటీల పేరుతో కాలయాపన చేయడం విద్యుత్ సంస్థలో ఇది పరిపాటిగా మారిందని గ్రామ వార్డు సచివాలయా ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే మల్లికార్జునరేడ్డి ఓ ప్రకటనలో విమర్శించారు. సచివాలయ వ్యవస్థలో భాగంగా 21విభాగాలకు సంబంధించిన ఉద్యోగులు సచివాలయ కేంద్రంగా పనిచేస్తున్నారని వారందరికీ కూడా వారి శాఖలలో పనిచేస్తున్న పాత ఉద్యోగులకు అమలు చేస్తున్న సర్వీస్ రూల్స్ అమలు చేస్తున్నారని కానీ ఒక్క ఎనర్జీ అసిస్టెంట్లుకు మాత్రం నూతన సర్వీస్ రూల్స్‌ను ప్రవేశపెట్టి విద్యుత్ యాజమాన్యం బానిస వ్యవస్థను మళ్లీ ఈ సమాజానికి పరిచయం చేస్తున్నదని వారు ఘాటుగా విమర్శించారు. ఇతర సచివాల ఉద్యోగులకు జులై 2022లో ప్రొఫెషన్ డిక్లరేషన్ చేస్తే ఎనర్జీ అసిస్టెంట్లకు మాత్రం విద్యుత్ యాజమాన్యం మరో రెండు సంవత్సరాలు పొడిగించి జులై 2024న ప్రొఫెషన్ డిక్లరేషన్ చేయడం జరిగిందని, సచివాలయ ఉద్యోగులకు ఎన్కాష్మెంట్ లీవ్స్ వారికి ఉద్యోగం పొందినప్పటి నుండి అమలవుతుంటే మాకు మాత్రం జూలై 2024నుండి అమలు చేయడం చూస్తుంటే విద్యుత్ యాజమాన్యం ఎనర్జీ అసిస్టెంట్‌ల హక్కుల ఉల్లంఘనకు ఎంతటి దారుణానికి ఒడిగడుతుందో ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని వారన్నారు. గతంలో ఎనర్జీ అసిస్టెంట్ కు జరుగుతున్న అన్యాయంపై అసోసియేషన్5 ప్రశ్నిస్తే 11-1-2024 తేదీన హెచ్ఆర్ కమిటీ మినిట్స్ మీటింగ్‌లో ఒప్పందం కుదుర్చుకున్న మెడికల్ మరియు కన్వేయన్స్ అలవెన్సులు ఇప్పటి వరకు తమకు చెల్లించలేదని, వాటికి ఆ తేదీ నుంచే బకాయిలతో సహా కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎనర్జీ అసిస్టెంట్లు విలువైనటువంటి ప్రాణాలను కోల్పోవడంతో పాటు బంగారు భవిష్యత్తును కూడా కోల్పోవడం జరిగిందని అది వ్యతిరేకంగా మారక ముందే యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని లేనిపక్షంలో ఉద్యమించక తప్పదని వారన్నారు.

దినేష్ రెడ్డికి అధికారిక పదవి కేటాయింపులో ఎమ్మెల్యే ప్రమేయం లేదు

- సోషల్ మీడియాలో పోస్టులతో పార్టీ ప్రతిష్ట దెబ్బతినే ప్రమాదం
- టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లా ఎపిఎస్‌పిడిసిఎల్ లీగల్ సెల్ ప్రతినిధిగా జి.దినేష్ కుమార్ రెడ్డి నియామకంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రమేయం లేదని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం నిమ్మనపల్లి సర్కిల్ టిడిపి కార్యాలయం నందు పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీలో క్రియాశీలకంగా మదనపల్లి పట్టణానికి చెందిన దినేష్ రెడ్డికి అధికారిక పదవి కేటాయించారని తెలిసిన వెంటనే టిడిపి శ్రేణులు నిరసనలు తెలపడంతో ఆ పదవిని నిలుపుదల చేసినట్లు పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసిందన్నారు. అయితే దినేష్ కుమార్ రెడ్డి తనకు జిల్లా లీగల్ సెల్ ప్రతినిధిగా పదవి లభించందని ఎమ్మెల్యే షాజహాన్ బాషాను కలవడంతో ఆయన ఆశ్చర్యపోయారన్నారు. తనకు తెలియకుండా మదనపల్లికి చెందిన ఓ వ్యక్తికి పదవులు రావడం పట్ల ఆయన ఆరా తీశారు. తన కార్యాలయం నుండి పొరపాటున సిఫారసు లెటర్ ఇచ్చారా అని పీఏలను వివరణ త్వరగా వారు ఎవరికి లెటరు ఇవ్వలేదని తెలియజేశారు. అయితే కొందరు దినేష్ రెడ్డి ఎమ్మెల్యే కలిసిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి గందరగోళ పరిస్థితులు నెలకొల్పారన్నారు. వాస్తవానికి తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ నాయకుడు జిల్లా మంత్రి సిఫారసుతో ఈ పదవిని ఇప్పించినట్లు తెలిసిందన్నారు. ఇటువంటి చర్యలు పార్టీ ఐక్యతను దెబ్బతీస్తాయని, కేవలం ఎమ్మెల్యే షాజహాన్ బాషాపై కొందరు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో ఉంటూ ఇటువంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. గుడ్డ కాల్చి ఇతరులపై వేసే విధానాలని మానుకోవాలని ఆయన హితవు పలికారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ మధుబాబు, సూదిళ్ల సుధాకర్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ అని, సీఎం చంద్రబాబు నాయుడు సూచనలను పాటిస్తూ పార్టీ కార్యకర్తలు, నాయకుల సంక్షేమం కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సమంజసం కాదన్నారు. కరుడుగట్టిన వైసీపీ నాయకుడికి అధికారిక పదవి కట్టపెట్టడంపై ఆర్.జె.వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. తాము కరుడుగట్టిన తెలుగుదేశం వాదులమని, నామినేటెడ్ పదవులు అధికారిక పదవులను ఇతర వ్యక్తులకు కేటాయిస్తే సహించేది లేదన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పూర్తి స్పష్టతతో ఉన్నారన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారు ఎవరో, పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్న వారు ఎవరో ఆయనకు తెలుసన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే షాజహాన్ బాషా అసత్య ప్రచారాలు మాని నియోజకవర్గంలో అభివృద్ధికి సహకరించాలన్నారు. లేని యెడల తాము సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ బాబులు దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నవీన్ చౌదరి, మాజీ సర్పంచ్ రాజన్న, గండికోట గణేష్ బాబు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిశాల మానసిక ప్రశాంతతకు నిలయం: ఎమ్మెల్యే, ఛైర్మెన్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: అమ్మవారిశాల మానసిక ప్రశాంతతకు నిలయం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి కొనియాడారు. గురువారం ఉదయం పాతబజారులో ఆర్యవైశ్య సంఘం పునర్మాణ కమిటి ఆధ్వర్యంలో అమ్మవారిశాల పునర్మాణానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, ఛైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి భక్తిశ్రద్ధలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో భక్తిభావం పెరగాలన్నారు. భక్తి పెరిగినప్పుడు సమాజంలో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. అమ్మవారిశాల పునర్మాణ కమిటి అద్వర్యంలో సుమారు 5 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. కంచి కామకోటి పీఠాధిపతి శిష్య బృందం భక్తిశ్రద్ధలతో ఆశీర్వాదం చేశారు. అమ్మవారిశాల పునర్మాణ కమిటి అద్వర్యంలో ఎమ్మెల్యేకి, ఛైర్మెన్‌కు, సతీమణి వరలక్ష్మికి శాలువా కప్పి పూలమాల వేసి కంచి కామకోటి పీఠాధిపతులు భక్తిశ్రద్ధలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారిశాల పునర్మాణ కమిటి బృందం కొప్పరపు నరసింహులు, మేడా వెంకటసుబ్బయ్య, పెడబల్ల సుందరరాజా, కామిశెట్టి పార్థసారథి, గునిశెట్టి రమేష్ బాబు, చలపాటి హరినాద్, కెవివి సత్యనారాయణ గుప్త, కలపాటి శ్రీధర్, కామిశెట్టి బాలాజీ, మహిళా మండలి అధ్యక్షురాలు వాక్చర్ల అనురాధ, యువజన సంఘం అధ్యక్షులు గొబ్బూరు విష్ణు, ముక్కా రూపానందరెడ్డి అనుచర బృందం బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మహెంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పిఎ శివ, తిరుపతి శేఖర్, కొలవల సుబ్బరామిరెడ్డి, కొప్పరపు అరవింద్ తదితరులు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.